క్లుప్తంగా

పండుగ పూట యూరియా వేతలు



సంగెం : మండలంలోని రైతులను యూరియా కొరత వేదిస్తోంది. స్థానిక సొసైటీ పరిధిలోని ఎల్గూర్ రంగంపేటకు 444 యూరియా బస్తాలు రాగా రైతులు సోమవారం తెల్లవారు జాము నుంచే గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద బారులు దీరారు. సద్దుల బతుకమ్మ పండుగ రోజు అయినప్పటికీ పలువురు మహిళలు, పురుషులు క్యూలైన్లలో గంటల తరబడి నిలుచున్నారు. మహిళా రైతు బోనాల ఆగమ్మ సొమ్మసిల్లి పడిపోయింది. పోలీసు బందోబస్తు నడుమ రైతులకు ఒక్కో బస్తా చొప్పున పంపిణీ చేశారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక



దుగ్గొండి : మండలంలోని చంద్రయ్యపల్లికి చెందిన సుద్దపల్లి సాయికిరణ్‌రెడ్డి, కంది సునీల్‌రెడ్డి, కంది మహేందర్‌రెడ్డి, ముష్కె రాజేశ్, నిమ్మల సుమన్ కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బీఆర్‌ఎస్‌లో సోమవారం చేరగా వారికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సుదర్శన్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మార్పు ప్రతిఫలాలు అందిస్తోందని ఎద్దేవా చేశారు. ప్రజలు కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు పల్లాటి కేశవరెడ్డి, ఆరెల్లి వీరేశం, సుద్దపల్లి జైపాల్‌రెడ్డి, సాంబరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రిక అందజేత

నర్సంపేట : పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో అక్టోబర్ 4, 5, 6 తేదీల్లో నిర్వహించనున్న శ్రీకంఠమహేశ్వరస్వామి, సురమాంబదేవి, శ్రీరేణుక ఎల్లమ్మ, జమదాగ్ని పండుగకు హాజరు కావాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి బాధ్యులు సోమవారం ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘం బాధ్యులను పెద్ది అభినందించారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి రాష్ట్ర మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్ రెడ్డి, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణ, గౌడ సంఘం అధ్యక్షుడు కోల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మద్దెల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

ఖానాపురం : మండలంలోని ధర్మరావుపేటలో శ్రీ చైతన్య యూత్ అసోసియేషన్ కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చింతల శ్రావణ్‌కుమార్, ఉపాధ్యక్షుడుగా జంగిలి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శిగా చేపూరి ప్రశాంత్, సహాయ కార్యదర్శిగా గాలి రాజు, కోశాధికారిగా జంగిలి రవికుమార్, కన్వీనర్‌గా సింగిరెడ్డి విజేందర్, క్రీడల కార్యదర్శిగా లింగాల శివ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని సభ్యులు అభినందించారు.

'స్థానిక' రిజర్వేషన్లలో లంబాడీలకు అన్యాయం



నర్సంపేట : స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లలో లంబాడీలకు అన్యాయం జరిగిందని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకుడు వాసునాయక్ తెలిపారు. పట్టణంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జనాభా ప్రతిపాదికన కాకుండా రొటేషన్ పద్ధతిని అనుసరించారని చెప్పారు. రాజ్యాంగంలోని ఐదో, ఆరో షెడ్యూళ్లకు విరుద్ధంగా కనపడుతోందని తెలిపారు. గిరిజనులు, లంబాడీలకు రాజకీయంగా బలమైన దెబ్బ తగిలిందని భావిస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఆశావహులు అన్ని స్థానాల్లో పోటీ చేయాలని, రాజకీయంగా ముందుకు సాగాలని కోరారు.

'కుల వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా పోరాడాలి'

నర్సంపేట రూరల్ : కుల వ్యవస్థ నిర్మూలనే లక్ష్యంగా ప్రజలు సంఘటితంగా పోరాడాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు కోరారు. చెన్నారావుపేట మండలంలోని కోనాపురంలో ఆ పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. కుల వ్యవస్థకు వ్యతిరేకంగా మహాత్మ జ్యోతిరావు పూలేస్థాపించిన సత్యశోధక్ సమాజ్ 152వ ఆవిర్భావ వేడుకలను ఈనెల 30 వరకు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కుల నిర్మూలన కోసం ఆచరణాత్మక కార్యక్రమాలు చేపడుతున్నట్టు చెప్పారు. బూర్జువా పార్టీలు ఓట్లు, సీట్లు, అధికారం కోసం కుల వ్యవస్థను పెంచి పోషిస్తున్నాయని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో నాయకులు బానోత్ జవహర్‌లాల్, కత్తుల కొమురయ్య, సురేశ్, ఎల్లయ్య, కొమ్మాలు, చింటు, గణేశ్, రాజయ్య, రాజు, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ సందడి



పర్వతగిరి : బతుకమ్మ వేడుకలో మాజీ మంత్రి దయాకర్‌రావు దంపతులు



నెక్కొండ : బతుకమ్మ ఆడుతున్న మహిళలు



నర్సంపేట : బతుకమ్మ ఆడుతున్న మహిళలు

జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట, సంగెం, ఖానాపురం, నల్లబెల్లి, నెక్కొండ, దుగ్గొండి, గీసుకొండ, రాయపర్తి, పర్వతగిరి, తదితర మండలాల్లో సద్దుల బతుకమ్మ పండుగను సోమవారం ఘనంగా నిర్వహించారు. మహిళలు బతుకమ్మలను అందంగా పేర్చి ఆడిపాడారు. చెరువుల్లో నిమజ్జనం చేశారు. నిమజ్జన ప్రదేశాల్లో ఏర్పాట్లను అధికారులు, ప్రజాప్రతినిధులు పర్యవేక్షించారు. పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

-సాక్షి నెట్‌వర్క్



వర్ధన్నపేటలో..



నల్లబెల్లి : రుద్రగూడెంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



ఖానాపురంలో..



బతుకమ్మలతో తల్లీబిడ్డ



దుగ్గొండి : బతుకమ్మపై తెలంగాణ తల్లి విగ్రహంతో మహిళలు



గీసుకొండ : మచ్చాపూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



పర్వతగిరిలో..



వర్ధన్నపేట : దమ్మన్నపేటలో..



నల్లబెల్లి : రాంపూర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



పర్వతగిరిలో..



గీసుకొండ : ధర్మారంలో..

ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



నల్లబెల్లి : పూజలు చేస్తున్న భక్తులు



పర్వతగిరి : దౌలత్‌నగర్‌లో..

సాక్షి నెట్‌వర్క్ : జిల్లాలోని దుగ్గొండి, నల్లబెల్లి, ఖానాపురం, పర్వతగిరి, సంగెం, తదితర మండలాల్లో శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం కొనసాగాయి. దుర్గాదేవి సరస్వతిదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు, రాజకీయ నాయకులు కుటుంబాలతో సహా దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పర్వతగిరి మండలంలోని దౌలత్‌నగర్‌లో దుర్గాదేవిని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సందర్శించి పూజించారు.



దుగ్గొండి : గిర్నిబావిలోని బీరప్ప ఆలయంలో..



ఖానాపురం : పూజలు నిర్వహిస్తున్న భక్తులు



సంగెం : సంఘమేశ్వరాలయంలో..

'స్థానిక' రిజర్వేషన్లు ఖరారు

- అధికారికంగా గెజిట్ విడుదల చేసిన కలెక్టర్ డాక్టర్ సత్యశారద
- గ్రామాల్లో మొదలైన కోలాహలం

న్యూశాయంపేట : జిల్లాలో స్థానిక ఎన్నికల నిర్వహణలో ప్రధాన ఘట్టం రిజర్వేషన్ల ప్రక్రియ ముగిసింది. జెడ్పీ చైర్మన్‌తో సహా జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, గ్రామపంచాయతీ సర్పంచ్‌లు, వార్డు సభ్యుల స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్లపై కలెక్టర్ డాక్టర్ సత్యశారద సోమవారం అధికారికంగా గెజిట్ విడుదల చేశారు. జిల్లాలోని 11 మండలాల్లో జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాల్లో రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తికావడంతో గ్రామాల్లో ఎన్నికల కోలాహలం మొదలైంది.

ఎంపీటీసీల రిజర్వేషన్లు..

జిల్లాలోని 11 మండలాల్లో 130 ఎంపీటీసీ స్థానాలు ఉన్నాయి. ఇందులో 13 ఎస్టీ జనరల్, 15 ఎస్టీ మహిళలు, 12 ఎస్సీ జనరల్, 8 ఎస్సీ మహిళలు, 31 బీసీ జనరల్, 26 బీసీ మహిళలు, 12 జనరల్ (అన్ రిజ ర్వ్‌డ్), 13 స్థానాలు మహిళలకు కేటాయించారు.

జెడ్పీటీసీల రిజర్వేషన్లు..

జిల్లాలోని 11 జెడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. ఒకటి ఎస్టీ మహిళ, ఒకటి ఎస్టీ జనరల్, ఒకటి ఎస్సీ జనరల్, ఒకటి ఎస్సీ మహిళ, రెండు బీసీ మహిళ, మూడు బీసీ జనరల్, ఒకటి జనరల్ మహిళ, ఒకటి జనరల్‌కు కేటాయించారు.

సర్పంచ్ స్థానాలు..

జిల్లాలోని 11 మండలాల్లో 317 గ్రామ పంచాయతీలు, 2,754 వార్డులు ఉన్నాయి. చెన్నారావుపేట మండలంలో 30 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 8 ఎస్టీ జనరల్, 8 ఎస్టీ మహిళ, 2 ఎస్సీ జనరల్, ఒకటి ఎస్సీ మహిళ, 3 బీసీ జనరల్, 4 బీసీ మహిళ, 2 జనరల్, 2 జనరల్ మహిళకు కేటాయించారు.



దుగ్గొండి : మండలంలో 34 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. రెండు ఎస్టీ జనరల్, ఒకటి ఎస్టీ మహిళ, 2 ఎస్సీ జనరల్, 3 ఎస్సీ మహిళ, 7 బీసీ జనరల్, 7 బీసీ మహిళ, 5 జనరల్, 6 జనరల్ మహిళకు కేటాయించారు.

గీసుకొండ :మండలంలో 21 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 2 ఎస్టీ జనరల్, 2 ఎస్టీ మహిళ, 2 ఎస్సీ జనరల్, 2 ఎస్సీ మహిళ, 4 బీసీ జనరల్, 4 బీసీ మహిళ, 3 జనరల్, 2 జనరల్ మహిళకు కేటాయించారు.

ఖానాపురం : మండలంలో 21 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 6 ఎస్టీ జనరల్, 6 ఎస్టీ మహిళ, 1 ఎస్సీ జనరల్ , 2 బీసీ జనరల్, 3 బీసీ మహిళ, 2 జనరల్, 1 జనరల్ మహిళకు కేటాయించారు.

రాయపర్తి: మండలంలో 40 పంచాయతీలున్నాయి. 8 ఎస్టీ జనరల్, 8 ఎస్టీ మహిళ, 3 ఎస్సీ జనరల్, 3 ఎస్సీ మహిళ, 5 బీసీ జనరల్, 6 బీసీ మహిళ, 4 జనరల్, 3 జనరల్ మహిళకు కేటాయించారు.

నల్లబెల్లి : 29 : 4 ఎస్టీ జనరల్, 5 ఎస్టీ మహిళ, 2 ఎస్సీ జనరల్, 1 ఎస్సీ మహిళ, 5 బీసీ జనరల్, 5 బీసీ మహిళ, 4 జనరల్, 3 జనరల్ మహిళకు కేటాయించారు.

నర్సంపేట : మండలంలో 19 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 3 ఎస్టీ జనరల్, 3 ఎస్టీ మహిళ, 1 ఎస్సీ జనరల్, 1 ఎస్సీ మహిళ, 3 బీసీ జనరల్, 3 బీసీ మహిళ, 3 జనరల్, 2 జనరల్ మహిళకు కేటాయించారు.

నెక్కొండ : మండలంలో 39 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 7 ఎస్టీ జనరల్, 9 ఎస్టీ మహిళ, 2 ఎస్సీ జనరల్, 2 ఎస్సీ మహిళ, 6 బీసీ జనరల్, 5 బీసీ మహిళ, 3 జనరల్, 3 జనరల్ మహిళకు కేటాయించారు.

పర్వతగిరి : మండలంలో 33 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 8 ఎస్టీ జనరల్, 8 ఎస్టీ మహిళ, 2 ఎస్సీ జనరల్, 2 ఎస్సీ మహిళ, 4 బీసీ జనరల్, 4 బీసీ మహిళ, 3 జనరల్, 2 జనరల్ మహిళకు కేటాయించారు.

సంగెం : మండలంలో 33 పంచాయతీలున్నాయి. 4 ఎస్టీ జనరల్, 4 ఎస్టీ మహిళ, 2 ఎస్సీ జనరల్, 3 ఎస్సీ మహిళ, 6 బీసీ జనరల్, 5 బీసీ మహిళ, 5 జనరల్, 4 జనరల్ మహిళకు కేటాయించారు.

వర్ధన్నపేట : మండలంలో 18 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. 1 ఎస్టీ జనరల్, 2 ఎస్టీ మహిళ, 2 ఎస్సీ జనరల్, 2 ఎస్సీ మహిళ, 4 బీసీ జనరల్, 3 బీసీ మహిళ, 2 జనరల్, 2 జనరల్ మహిళకు కేటాయించారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలే ధ్యేయం

- ఎస్‌బీఐ బ్రాంచ్ మేనేజర్ మోహన్‌కాంత్

నర్సంపేట రూరల్ : ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే ధ్యేయంగా వినియోగదారుల సేవా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్టు చెన్నారావుపేట ఎస్‌బీఐ మేనేజర్ మోహన్‌కాంత్ తెలిపారు. కోనాపురంలో ఏర్పాటు చేసిన సేవా కేంద్రాన్ని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణాప్రతాప్‌రెడ్డితో కలిసి మేనేజర్ మోహన్‌కాంత్ సోమవారం ప్రారంభించి మాట్లాడారు. సేవా కేంద్రాన్ని గ్రామస్తులు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, మాజీ ఉపసర్పంచ్ ఎడ్ల నారాయణరెడ్డి, మండల అధ్యక్షుడు దామెరప్పుల శేఖర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్, పట్టణ అధ్యక్షుడు గూడూరు సందీప్, మండల ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, నాయకులు గుండాల మహేందర్, కొడగాని రాజవీరు, వీరమల్ల మహేందర్, పల్లకొండ శ్రీను, మనీశ్, తదితరులు పాల్గొన్నారు.



సేవా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మేనేజర్ మోహన్

రిజర్వేషన్ మార్చండి



వినతిపత్రం ఇస్తున్న శంకర్‌రావు, గ్రామస్తులు

సంగెం : స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా మండలంలోని వంజరపల్లి రిజర్వేషన్‌ను మార్చాలని కోరుతూ మాజీ సర్పంచ్ కొడగాని శంకర్‌రావు ఆధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్‌కు గ్రామస్తులు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శంకర్‌రావు మాట్లాడారు. 2011 జనాభా లెక్కల ప్రకారం గ్రామంలో రేఖ్యానాయక్‌తండా కలిసి ఉండగా 2018లో తండాలను పంచాయతీలుగా చేసినపుడు పోచమ్మతండాలో కలిపారని చెప్పారు. నాటి నుంచి గ్రామంలో ఎస్టీలు ఒక్కరు కూడా లేరని తెలిపారు. ప్రస్తుతం సర్పంచ్ పదవితోపాటు మూడు వార్డులను ఎస్టీలకు రిజర్వేషన్ చేశారన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో సారంగం, సోమిడి శ్రీనివాస్, నల్ల శ్రీనివాస్ ఉన్నారు.

పరామర్శ

పర్వతగిరి : మండలంలోని దౌలత్‌నగర్ గ్రామానికి చెందిన పిండి తిరుమలేశ్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సోమవారం పరామర్శించారు. తొలుత తిరుమలేశ్ చిత్రపటానికి దయాకర్‌రావు, నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. అనంతరం దయాకర్‌రావు మాట్లాడారు. తిరుమలేశ్ మృతి బాధాకరమన్నారు.

'ఎన్నికల్లో డబ్బు పంచే వారిని ఓడించాలి'

నల్లబెల్లి : స్థానిక సంస్థల ఎన్నికల్లో డబ్బు, మద్యం పంచే అభ్యర్థులను ఓడించాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి కోరారు. మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొందరు అభ్యర్థులు ఓటర్లకు ఎరవేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రధాన పార్టీలు అలాంటి పద్ధతులను అవలంభిస్తుండడంతో సామాన్యులు పోటీ చేయలేని దుస్థితి నెలకొందన్నారు. రాజకీయాలకు అతీతంగా నిస్వార్థంగా పని చేసే అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సమావేశంలో సాధన సమితి మండల కన్వీనర్ చీకటి ప్రకాశ్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పరికి కోర్నెల్, మాజీ ఎంపీటీసీ వైనాల వీరస్వామి, నాయకులు నాగెల్లి శ్రీనివాస్, బొడిగె సమ్మయ్య, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నుంచి బీజేపీలో పలువురి చేరిక



బీజేపీలో చేరిన వారికి కండువా కప్పుతున్న రాణాప్రతాప్‌రెడ్డి

నర్సంపేట రూరల్ : చెన్నారావుపేట మండలంలోని హర్యానాయక్‌తండాకు చెందిన కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులు ముత్యం శ్రీనివాస్, బాదావత్ నరేశ్, బాదావత్ రవి, ఇస్లావత్ రాజేందర్, ఇస్లావత్ కిషన్, నూకల సదానందం, భూక్య నవీన్, బాదావత్ సంతోశ్, పడిదం హరికృష్ణ, తదితరులు ఆయా పార్టీలకు రాజీనామా చేసి బీజేపీలో సోమవారం చేరగా వారికి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణాప్రతాప్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారిని రాణాప్రతాప్‌రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్, మండల ప్రధాన కార్యదర్శి కీసరి సాంబరాజు, నాయకులు సంకెళ్ల ఉప్పలయ్య, లావుడ్య రాజు, రాహుల్, వెంకన్న, గణేశ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
వరంగల్ రూరల్ :
9951602875 9553955722
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
డి. రాజు యాదవ్ (S.R): 9502950309 (వర్ధన్నపేట)
పి.చంద్రశేఖర్ (A.C.O): 9963646944